


# విజయభాను


45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 17-12-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 77 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# స్మార్ట్ సిటీకి మరింత శోభ



- విభిన్న ప్రాజెక్టులతో విశాఖకు కొత్త రూపు
- రూ. 247 కోట్ల విలువైన 12 ప్రాజెక్టులు
- పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్న సీఎం జగన్
- సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబర్ 17న విశాఖ జిల్లా పర్యటనకు సంబంధించి పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన సందర్భంగా బుధవారం ఆయన పోలీసు కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హాతో కలిసి విమానాశ్రయం, ఎన్‌ఏడీ ఫ్లైఓవర్, వీఎంఆర్‌డీఏ పార్కు, ఏయూ కన్వెన్షన్ సెంటర్, వైజాగ్ కన్వెన్షన్, పీఎం పాలెం ప్రాంతాలను పరిశీలించారు.

ఎయిర్‌పోర్ట్ వద్ద ప్రజాప్రతినిధుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్‌ఏడీ ఫ్లైఓవర్, వీఎంఆర్‌డీఏ పార్కు వద్ద ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, వీఎంఆర్‌డీఏ కమిషనర్ వెంకటరమణారెడ్డి, ఆర్‌డీవో పెంచల కిశోర్ పాల్గొన్నారు.

**సీఎం జగన్ విశాఖ పర్యటన వివరాలు..**

-సాయంత్రం 4.10 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి విశాఖ బయలుదేరనున్న సీఎం

-సాయంత్రం 5.20 గంటలకు ఎన్‌ఏడీ జంక్షన్‌లో ఎన్‌ఏడీ ఫ్లై ఓవర్, వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన మరో 6 ప్రాజెక్ట్‌లను ప్రారంభించనున్న సీఎం

-సాయంత్రం 6.00 గంటలకు విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ నెక్కల నాయుడు బాబు కుమార్తె దివ్యా నాయుడు వివాహ ఫంక్షన్‌కు హాజరవనున్న ముఖ్యమంత్రి

-సాయంత్రం 6.20 గంటలకు ఉడా పార్క్ వద్ద ఉడా పార్క్‌తో పాటు జీవీఎంసీ అభివృద్ధి చేసిన మరో 4 ప్రాజెక్ట్‌లను ప్రారంభించనున్న సీఎం

-సాయంత్రం 7 గంటలకు పీఎం పాలెం వైజాగ్ కన్వెన్షన్‌లో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవరాలు నిహారిక వివాహ రిసెప్షన్‌కు హాజరుకానున్న సీఎం

-అనంతరం రాత్రి 8 గంటలకు విశాఖ నుంచి గన్నవరం తిరుగు పయనం

## సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న నగర మేయర్



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. గురువారం ఆమె రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్,, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు,

తరువాయి 2లో..

## సీఎం జగన్‌తో ఫ్లిప్‌కార్ట్ సీఈఓ భేటీ..

### పెట్టుబడులపై విస్తృత చర్చ





అమరావతి: ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తి, కంపెనీ అత్యున్నతాధికారుల బృందం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యింది. రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, రైతులకు మంచి ధరలు అందేలా చూడటం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై ఇరువురి మధ్య విస్తృతంగా చర్చలు జరిగాయి. రాష్ట్ర వ్యవసాయరంగంలో

తరువాయి 2లో..

## విభిన్న ప్రాజెక్టులతో విశాఖకు కొత్తరూపు

- పారిశ్రామిక శిక్షణలో అగ్రస్థానంలో ఏపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్
- ఈ నెల 21న అంగరంగ వైభవంగా వైఎస్ఆర్-కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- స్కూళ్ళ మ్యాపింగ్ ఇక సులభతరం
- రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖనగరానికి మరింత శోభ చేకూరేలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజక్టుల నిర్మాణం పూర్తయ్యిందని ముఖ్యమంత్రి చేతులు మీదుగా శుక్రవారం ఈ ప్రాజక్టులు ప్రారంభం కానున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. మహా నగరానికి ఈ ప్రాజక్టులు మణిహారాలుగా అబివర్ణించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ యువతకు పరిశ్రమల

తరువాయి 2లో..

## వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నాం

### - మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: తిరుపతిలో రేపు జరగనున్నది తెదేపా రాజకీయ సభేనని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అమరావతి ఐకాస పేరుతో పాదయాత్రగా వెళ్లిన వారంతా తెదేపా సానుభూతి పరులేనని ఆయన ఆరోపించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొత్స మాట్లాడారు. రాష్ట్రంలోని 13 జిల్లాలను అభివృద్ధి చేయడమే సీఎం జగన్, వైకాపా

తరువాయి 2లో..






## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పై గిరిజన విద్యార్థులకు అవగాహన

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



పాడేరు (విజయభాను న్యూస్) : 16 గిరిజన విద్యార్థులకు చదువు తో పాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి గిరిజన విజ్ఞాన సంబరాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున అన్నారు. గురువారం స్థానిక తలారిసింగ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన గిరిజన విజ్ఞాన సంబరాలు- 2021 లకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన సంబరాలు నిర్వహించడం వలన విద్యార్థులలో శాస్త్రీయత, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. నవంబర్ 3న పాడేరు జిల్లా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభించామని, ఈరోజు అరకు ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభించామని స్పష్టం చేశారు. ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణ చొరవతో 15రోజులకు ఒక మెగా మెడికల్ క్యాంప్, మెగాజాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని

తరువాయి 2లో..

# 'సస్పెన్స్ థ్రిల్లర్ జోన్లో గాజువాక కుర్రోడు'

- చిత్ర షూటింగ్ ప్రారంభించిన కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక : నేటి యువతను ఆకర్షించే విధంగా సస్పెన్స్ థ్రిల్లర్ జోన్లో చక్కటి ప్రేమ కథ చిత్రం గాజువాక కుర్రోడు మంచి విజయం సాధించాలని కె ఎన్ ఆర్ ఫౌండేషన్ అధినేత, భారతీయ జనతా పార్టీ గాజువాక కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆకాంక్షించారు. జీవీఎంసీ 67 వ వార్డు పరిధి గౌరి పరమేశ్వరల అలయంలో ప్రొడక్షన్ నెంబర్ -1 చిత్ర షూటింగ్ గురువారం ప్రారంభించారు. మినీ ఫిలిమ్స్ పతాకంపై తులసిరావు, హరికృష్ణ సంయుక్త నిర్మాణ సారథ్యంలో హేమ చందు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్, దివ్య హీరో, హీరోయిన్లుగా "గాజువాక కుర్రాడు" అనే

చిత్ర షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం రెడ్డి నరసింహారావు మాట్లాడుతూ ఒకప్పుడు సినిమాలను హీరో, హీరోయిన్లు, బ్యానర్లు, దర్శకులను పట్టి సినిమాలు ఆడేవని కానీ ఇప్పుడు ప్రజలు ఆవేవి పట్టించుకోకుండా సినిమాలో కథ బాగుంటే అది చిన్న సినిమా అయినా పెద్ద సినిమా అయినా, పెద్ద స్టార్ అయినా చిన్న స్టార్ అయినా లేకపోతే హీరో హీరోయిన్లకు తొలి చిత్రమైన ప్రేక్షకులు ఆదరించి మంచి విజయాన్ని కట్టబెడుతున్నారని అన్నారు.

ఈ గాజువాక కుర్రాడు చిత్రంలో నటీనటుల సాంకేతిక నిపుణుల అందరు కూడా మన గాజువాక ప్రాంతం వారు కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాలు చూసి భారీ విజయం అందించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మారిశెట్టి మహాలక్ష్మి నాయిడు, కోడైరెక్టర్ పవన్ కుమార్, కృష్ణ చైతన్య, మ్యూజిక్ డైరెక్టర్ ప్రమోద్ వారి అద్భుతమైన ప్రతిభను కనబరచుపోతున్నారని దర్శకులు హేమ చందు తెలిపారు. ఈ చిత్రం పూర్తిగా విశాఖ జిల్లా గాజువాక పరిసర ప్రాంతంలోనే ప్రేక్షకులను అబ్బుర పరిచే లొకేషన్లలో ఈ చిత్రం రూపొందించబడుతుంది అని నిర్మాతలు తులసిరావు, హరికృష్ణ లు చెప్పేరు. ఈ కార్యక్రమంలో సీనియర్ మూవీ ఆర్టిస్ట్ ఎఫ్ ఎం బాబాయ్, మరో సీనియర్ నటులు రవితేజ, జగదీష్, అనంతరావు, అయ్యలనాయుడు, భాస్కర్, బాట శ్రీను, గూటూరు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల లో ఏపీ జేఏసీ ఉద్యోగుల ధర్నా



వి.మాడుగుల (విజయ భాను న్యూస్) : మండల కేంద్రమైన మాడుగుల లో గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ జేఏసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు రమణమ్మ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల పైన సి పి ఎస్ రద్దు ఉద్యోగులకు హెల్త్ కార్డులు వంటి అనేక సమస్యలు పరిష్కారం కోరుతూ భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ అధ్యక్షులు బంగారయ్య, కార్యదర్శి శివకుమార్, యుటిఎఫ్ అధ్యక్షుడు అప్పారావు, కార్యదర్శి చంద్రావు, పిఆర్టియు అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస రావు, ఆనంద్, హెచ్ఎం లక్ష్మీ, అప్పల బత్తుల ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నాగిరెడ్డి కి వినతి



గాజువాక : (విజయభాను న్యూస్): బిసి రోడ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద మర్డపూడి పరదేశి ఆధ్వర్యంలో 75,76 వార్డులో ఎస్సీ కాలనీ సమస్యలపై పెండింగ్ లో కమ్యూనిటీ హాల్, మినీ కళ్యాణ మండపాలు సామాజిక భవనాలు ఎమ్మెల్యే నిధులతో కానీ ఎంపీ నిధులతో కానీ ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ నిధులతో గాని ఎస్సీ కాలనీ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్పందించి తొందర్లో ఈ కార్యక్రమాలన్నీ పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెల్పినట్లు మర్డపూడి పరదేశి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పెంటారావు, గంగుల రోజా రాణి, దొడ్డి రమణ, ములకలపల్లి వెంకటేష్, పాము రామశాస్త్రి, పెద్దాడ పండు, తాటికొండ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమత్ర్వతం



మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు పై వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమత్ర్వతం పురస్కరించుకొని ఆంజనేయస్వామి వారికి పంచామృత సుగంధ జలాభిషేకం, అనంతరం వెన్నతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి అర్చకులు ప్రసాద్ శర్మ, హరి స్వామిలు సింధూరార్చన, తమలార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గాజువాకకు చెందిన మారుతి స్వామి బృందం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము కార్యక్రమం నిర్వాయించారు. అనంతరం భక్తులకు, దీక్షదారులకు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, గురుస్వామి పిళ్లా వెంకట రమణ, అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పీస రమణ, సభ్యులు యస్.రాంబాబు, పిళ్లా రమణ, కేశనకుర్తి అప్పారావు, పోతిన పైడిరాజు, గూడేల రాజు, పొట్నూరి హరికృష్ణ, నాగోతి అప్పలరాజు, బంక వాసు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గున్నారు.

# 8వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, విజయ భానున్యూస్ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-8 పరిధిలోని దిగువ తెలుపబడిన దుకాణాలకు తేదీ.18.12.2021న ఉదయం 11.00 గంటలకు అప్పగించిన తేదీ నుండి మూడు సంవత్సరాలు గుత్తుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించబడునని 8వ జోనల్ కమిషనర్ చక్రవర్తి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 97వ వార్డులో చిన్నముసిడివాడ బిఆర్టిఎస్ రోడ్ లో ఉన్న డి.ఎస్.ఎస్ కొత్త వాణిజ్య సముదాయం నందు దుకాణం నెంబర్లు 6, 8, 9లకు జనరల్ కేటగిరిలో రూ. 60,000/- ధరావతు సొమ్ము చెల్లించాలని, వేలంపాట మొత్తం పై 2 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని, పాట ఖరారు పిదప 12 నెలల అద్దె మొత్తముకు బ్యాంకు గ్యారెంటీ సమర్పించవలెనని, వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ మరియు పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. కావున ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు 8వ జోనల్ కార్యాలయంలో జరుగు బహిరంగ వేలంనకు హాజరు కాగలరని తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఎనిమిదవ జోనల్ కార్యాలయంలోని పని దినములలో ఉదయం 10.00గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు కార్యాలయపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించగలరని కోరడమైనది.

# జోన్ 2 లో అక్రమణల తొలిగింపు



మధురవాడ : మధురవాడ రైతు బజారుకు వెళ్లే రహదారిపై ఉన్న ఆక్రమణలను జీవీఎంసీ అధికారులు గురువారం తొలగించారు. మహా విశాఖ జోన్ 2 పరిధి 5 వా వార్డ్ పరిధి మధురవాడ రైతు బజారుకు వెళ్లే రహదారికి ఇరువైపుల ఉన్న ఆక్రమణలను జోన్ 2 కమిషనర్ బి.రాము ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి భాస్కర్ బాబు తన సిబ్బందితో తొలగించారు. అనంతరం జోనల్ కమిషనర్ మాట్లాడుతూ బజారుకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తొలగింపు కార్యక్రమం టి పి ఓ రఘునాథ్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# సీఎం జగన్‌తో ఫ్లిప్‌కార్ట్ సీఈఓ భేటీ..

విప్లవాత్మక చర్యగా ఆర్బీకేలను ప్రారంభించామని, రైతులకు విత్తనం అందించడం దగ్గరనుంచి వారి పంటల కొనుగోలు వరకూ ఆర్బీకేలు నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తాయని సీఎం ఫ్లిప్‌కార్ట్ సీఈఓకు వివరించారు. రైతులకు పంటలకు మంచి ధరలు వచ్చేలా ఫ్లిప్ కార్ట్ దోహదపడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. వారి ఉత్పత్తులను కొనుగోలుచేసి వినియోగదారులకు అందించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మంచి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడంలో సహాయపడాలన్నారు.

ఎప్పటికప్పుడు ధరల పర్యవేక్షణకు యాప్ ఉందని, దాన్ని మరింత మెరుగుపరిచేందుకు తగిన తోడ్పాటు అందించాలని కూడా సీఎం కోరారు. తాము విస్తృతపరుస్తున్న సరుకుల వ్యాపారంలో రైతులనుంచి ఉత్పతులు కొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఫ్లిప్‌కార్ట్ సీఈఓ ముఖ్యమంత్రికి తెలిపారు. ఇది ఉభయయిలకు ప్రయోజనమన్నారు. మంచి టెక్నాలజీని అందించేలా తమ వంతు కృషిచేస్తామన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం ఐటీ, ఈ-కామర్స్ పెట్టుబడులకు మంచి వేదిక అని, అక్కడ మరిన్ని పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం ఫ్లిప్‌కార్ట్‌కు పిలుపునిచ్చారు. నైపుణ్యాలను మెరుగుపరచడానికి విశాఖలో హై ఎండ్ స్కిల్‌యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై ఫ్లిప్‌కార్ట్ సీఈఓ సానుకూలత వ్యక్తంచేశారు. విశాఖలో ఇప్పటికే తమ సంస్థ వ్యాపారాలు చురుగ్గా సాగుతున్నాయని, మరిన్ని పెట్టుబడులు పెడతామన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములం అవుతామన్నారు. వచ్చే ఏడాది నుంచే ఈ కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. మత్స్య ఉత్పత్తులు రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని, ఈ వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ఫ్లిప్‌కార్ట్ సహాయపడాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తమ భాగస్వామ్య సంస్థ వాల్‌మార్ట్ ద్వారా రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తుల కొనుగోలు, ఎగుమతి జరుగుతోందని.. దీన్ని మరింతగా పెంచుతామని ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కళ్యాణ్ కృష్ణన్ తెలిపారు. సీఎం దార్శినికత బాగుందని, రైతుల పంటలకు మంచి ధరలు వచ్చేందుకు ఆయన అంకితభావంతో ఉన్నారన్నారు. సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తితోపాటు, సీసీఏఓ రజనీష్‌కుమార్, ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ ఆరోగ్యరాజ్ పాల్గొన్నారు.

# విభిన్న ప్రాజక్టులతో విశాఖకు కొత్తరూపు

అవసరాలకు తగ్గ శిక్షణ ఇవ్వడంతో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్క నెల్లూరు జిల్లాలోనే 6000 మంది ఉద్యోగాలు పొందారని అన్నారు. వచ్చే రెండున్నరేళ్లలో రాష్ట్రం కొత్త పరిశ్రమలకు చిరునామాగా మారుతుందని, ఉద్యోగ అవకాశాలు మరింతగా విస్తరిస్తాయని అన్నారు. ప్రతిష్టాత్మక వైఎస్ ఆర్ కప్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ఈ నెల 21న అంగరంగ వైభవంగా ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నిర్వహించ తలపెట్టిన ఈ మెగా క్రీడా సంభరం మరి కొద్ది రోజుల్లోనే క్రీడాకారులకు క్రీడాభిమానులను కనువిందు చేయనుందని అన్నారు.పాఠశాల విద్యలో ఉత్తమ అభ్యసన ఫలితాల కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టిందని ఈ క్రమంలో రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలులో బాగంగా చేపట్టిన స్కూళ్ళ మ్యాపింగ్ లో అక్కడక్కడా ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపుతూ పాఠశాల విద్యా శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసిందని అన్నారు గతంలో ఎదురైన మ్యాపింగ్ సమస్యలనుపరిష్కరిస్తూ కొత్త మార్గదర్శకాలు విడుదల చేసారని అన్నారు. 1,2 తరగతుల్లో టీచర్ విద్యార్థి నిష్పత్తి 1:30 గా నిర్ణయించగా ఆ తరగతుల బోధన కోసం టీచర్లలో జూనియర్లను నియమించనున్నట్లు తెలిపారు. మిగిలిన టీచర్లను విలీన హైస్కూళ్ళకు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో హైవేల అభివృద్ధికి నిదులు కేటాయించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలోని ఎన్ హెచ్ 42, ఎన్ హెచ్ 30 ల ఉన్నతీకరణ, పునరావాస కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాజక్టులు ద్వారా రాకపోకలు సలభతరం కావడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని విజయ సాయిరెడ్డి అన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తులపై చంద్రబాబు వ్యాఖ్యలు దురదృష్టకరం

రిటైర్డ్ న్యాయమూర్తులపై చంద్రబాబు వ్యాఖ్యలు దురదృష్టకరమని అందరూ తనలాంటి వారేనని చంద్రబాబు భావిస్తుంటాడని, ఎవరు ప్రజా నాయకుడో, ఎవరు వ్యవస్థలను మేనేజ్ చేయడంలో గురువో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. పాత దెయ్యం కొత్తగా వేదాలు వల్లిస్తున్నట్లు - నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లుంది చంద్రబాబు తీరుని అన్నారు.

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పై గిరిజన విద్యార్థులకు అవగాహన

చెప్పారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు పొందాలన్నారు.సభాధ్యక్షులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజన సామర్థ్యాలను వెలికితీయడానికి గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటిడిఏ స్థాయిలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనలో 426 ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారని స్పష్టం చేశారు. గణితంలో 90,ఆంగ్లంలో 90,ఫిజికల్ సైన్సు 80, బయాలజికల్ సైన్సు 96, సోషల్ స్టడీస్ లో 70 ప్రదర్శనలు ఏర్పాటు చేశారని అన్నారు. వాలీ బాల్ ,కోకో కబడ్డీ, అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడలు జరుగుతున్నాయని అన్నారు.864 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు.పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలు నెరవేర్చి గిరిజన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు.విజ్ఞాన సంబరాలలో పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక పెంచడానికి ఉపాధ్యాయులచేస్తున్న కృషిని అభినందించారు. ప్రతిఏడాది గిరిజన విజ్ఞాన సంబరాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను బలోపేతం చేస్తుందని అన్నారు. మనబడి నాడు నేడులో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.గిరిజన సంక్షేమశాఖ సంచాలకులు వి.చిన వీరభద్రుడు మాట్లాడుతూ గతంలో అక్షరాస్యత లో వెనుకబడి ఉన్న ఏజెన్సీ విద్యాపరంగా గొప్ప అభివృద్ధి సాధించిందని చెప్పారు.గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పెద్ద ఎత్తున విద్యా కార్యక్రమాలు నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం అతిథులు చేతులమీదుగా ఆర్చరీ కీడును ప్రాంభించారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు తిలకించి గిరిజన విద్యార్థులను అభినందించారు. ముందుగా డా. బి ఆర్ అంబెడ్కర్,అల్లూరి సీతా రామరాజు, గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలకు పూలమాల వేసి ,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్ ,గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకు జి.విజయ కుమార్, డీఈఓ ఎల్.చంద్రకళ, డీఈఓ ఏజెన్సీ డా.రమేష్ బాబు పలువురు ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పర్యటన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రంగం

జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ లతో కలసి జివిఎంసి చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి జివిఎంసి చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రారంభిస్తారని, ముఖ్యంగా నేడు ముఖ్యమంత్రిచే స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా రూ. 30 కోట్లతో అభివృద్ధి పరిచిన ఉడా పార్కును, రూ.10 కోట్లతో నిర్మించిన మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ను, రూ. 4 కోట్లతో ఎం.వి.డి. స్కూల్, దండు బజార్, రూ.10 కోట్లతో ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ మరియు టౌన్ హాల్ ను ఆధునీకరించి నగర ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. విశాఖ నగరానికి మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు ప్రాజెక్టులను తీసుకువచ్చారని, విశాఖ నగరాన్ని పర్యాటక అభివృద్ధి నగరం గాను తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలోనే పరిపాలనా రాజధానిగా విశాఖను ఎంపిక చేసి అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మేయర్ తెలిపారు . విశాఖ నగరం అంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎంతో ఇష్టమని విశాఖ నగరానికి మరింతగా అభివృద్ధి చేయడానికి ఆయన ఎప్పుడూ ముందుంటారని మేయర్ తెలిపారు.


# వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నాం

విధానమన్నారు.

మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని.. ముమ్మాటికీ దానికి కట్టుబడి ఉన్నామని బొత్స పునరుద్ఘాటించారు. రాయలసీమకు అన్యాయం చేసేందుకు పాదయాత్ర చేపట్టారని ఆక్షేపించారు. మూడు రాజధానుల బిల్లు అంశంపై అందరితో చర్చించి తప్పులు సవరించి మెరుగైన బిల్లును అసెంబ్లీకి తీసుకొస్తామని చెప్పారు. అమరావతే రాజధాని అని ఎన్నికల ముందు తామెప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు. తమ మేనిఫెస్టోలోనూ ఆ విషయం లేదని.. ఉంటే చూపించాలన్నారు. శాసన రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామన్నారు.

# మాడుగుల లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వి మాడుగుల విజయ భాను న్యూస్ : రైతులకు లాభసాటిగా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మాడుగుల ఎంపిపి వేమవరపు రామ ధర్మజా అన్నారు. గురువారం మండల కేంద్రమైన మాడుగుల పి ఏ సి ఎస్ వద్ద సొసైటీ అధ్యక్షులు పెరుమాళ్ళు వెంకటరావు ఆధ్వర్యంలో ఎంపిపి రామ ధర్మ జ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రాఫ్, కేవైసీ నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి ధాన్యాన్ని 1940 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. బయట మార్కెట్లో ధాన్యం ధర 1500 రూపాయలు మాత్రమే ఉందని అదే ధాన్యం కొనుగోలు కేంద్రంలో అయితే ధాన్యం తేమశాతం 17 శాతం లోపు వస్తే పంతొమ్మిది వందల నలభై రూపాయలకు కొనుగోలు చేస్తామన్నారు. నేరుగా రైతుల కల్లాలు వద్దకే వెళ్లి ధాన్యాన్ని సేకరిస్తామన్నారు. 4,300 హెక్టార్లలో వరి పంట వేయడం జరిగిందని వ్యవసాయ అధికారి వాసుదేవరావు తెలిపారు. ఇటీవల మృతి చెందిన రైతులకు ఇన్సూరెన్స్ చెక్కులను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు ఎవరైనా చనిపోయినట్లు అయితే వారి దహన ఖర్చులు నిమిత్తం మూడు వేల రూపాయలను అందించడం




జరుగుతుందని అధ్యక్షుడు వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దంగేటి సూర్యారావు, సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ మహేశ్వరి, కుక్కర శ్రీధర్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణం



విశాఖపట్నం జిల్లా (మాకవరపాలెం) (విజయభాను న్యూస్) : పంచాయతీల్లోని ఊరిని శుభ్రపరిచి, చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించి పంచాయతీలను పరిశుభ్ర పరుస్తున్న గ్రీన్ అంబాసిడర్ లకు తొమ్మిది నెలలుగా జీతాలు అందడం లేదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి యమ్ అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం జీతాలు విడుదల చేసే వరకు పంచాయతీల సర్పంచులు అయినా వీరికి సర్దుబాటు చేయాలనుకుంటే పంచాయతీల్లో కూడా చిల్లిగవ్వ లేని పరిస్థితి నెలకొందన్నారు. పండగ పూట పస్తులు వుండాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేపట్టాల్సి ఉంటుంది అన్నారు. కొన్ని గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్ దొరకనప్పుడు మరొక గ్రామం నుంచి వెళ్లి గత తొమ్మిది నెలలుగా సేవలందిస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. గతంలో ఎన్నడూ ఇంత దారుణమైన పరిస్థితి ఎదుర్కో లేదన్నారు 99% గ్రీన్ అంబాసిడర్ లంతా దళితులేనన్న విషయం గుర్తించాలన్నారు. కనీసం వీరికి సంబంధించిన శానిటేషన్ సామగ్రిని తక్షణమే పంపిణీ చేయాలన్నారు.

సబ్బులు, గ్లౌజులు, బూట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి దగ్గర నుండి క్రింది స్థాయి వరకు వీరికి సన్మానాలు చేయడం, కాళ్లకు పూజ చేయడం, ఫొటోలకే పరిమితమైందన్నారు.

వాస్తవంగా వీరి బ్రతుకులు పరిశుభ్రంగా లేవనే విషయాన్ని గుర్తించాలన్నారు. త్వరితగతిన ఈ విషయంపై దృష్టి సారించాలని కోరు తున్నామన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు



మాట్లాడుతున్న రామునాయుడు

గొలుగొండ (విజయభాను న్యూస్) : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. గురువారం గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ఈ దేశంలో అన్నం పెట్టే రైతన్నకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ రైతుల పైన కాల్పులు జరుపుతూ అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మరోపక్క గ్యాస్ పెట్రోల్, డీజిల్, ఆయిల్ అత్యవసర ధరలను పెంచుతూ స్టీల్ ప్లాంట్, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ అనేకమైన ప్రభుత్వ సంస్థలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దింపే వరకు ఈ దేశంలో ఉన్న ప్రజలు, మేధావులు బుద్ధి చెబుతారన్నారు. రోజులు గడుస్తున్న ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి పబ్బం గడుపుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసే దిశగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అనంతరం శాఖ సమావేశంలో ఏకగ్రీవంగా యడ్ల బెన్నయ్యనాయుడు, పెట్ల సత్తిబాబు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మేకా సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రాధాకృష్ణ, పైడియ్య, మాణిక్యం, గోవింద శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న బోజన పథకం మెనో ప్రకారం అమలు జరగాలి

## పెదముషిడివాడ సర్పంచ్ పల్లా నాగమణి



పరవాడ (విజయభాను న్యూస్) :పరవాడ మండలం పెదముసిడివాడ పంచాయతీ,గండివానిపాలెం గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలో నూతన వాటర్ ట్యాంక్ ను గ్రామ సర్పంచ్ పల్లా నాగమణి తనయుడు కబడ్డీ అప్పారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి స్కూల్ ను సందర్శించి, పిల్లల పట్ల, మధ్యాహ్న భోజనం పట్ల ఆరా తీసారు. తదుపరి పెదముసిడివాడ జిల్లా పరిషత్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరీక్షించారు. మద్యహ్న బోజన పథకంలో అవక తవకలు జరిగితే సహించేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు స్కూల్ చైర్మన్ దాలిబోన పైడిరాజు వైఎస్ఆర్సిపి నాయ కులు నందవరం శ్రీను,వార్డు నెంబర్లు యలమర్తి అచ్యుతరావు, బొబ్బలి శ్రీను ,చల్లూర మాణిక్యం మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తధితర్లు పాల్గొన్నారు.

# భార్యను కడతేర్చి.... భర్త ఆత్మహత్య





ములగాడ (విజయభాను న్యూస్) :మూడు ముళ్ళ బంధంతో నూరేళ్లు తోడుగా ఉండవలసిన భర్త అనుమానం నెపంతో భార్యను కడతెర్చాడు. డంబెల్స్ తో మోది అతి దారు ణంగా హత్య చేసాడు. చేసినది తప్పునకున్నాడో లేక సమాజానికి బయపడ్డాడో చివరకు తాను ఫ్యాన్ కు ఉరిపోసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. హృదయ విధారకమైన సంఘటన పారి శ్రామిక ప్రాంతం మల్కాపురం పోలిస్టేషన్ పరిధి శ్రీహరిపురం గొల్లలపాలెంలో గురువారం చోటుచేసుకుంది. మల్కాపురం సి ఐ కూన దుర్గాప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం..... గత నాలుగేళ్లుగా పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం గుల్లల పాలెం లో పోలవరపు శివనాగేశ్వరరావు భార్య పిల్లలతో అద్దెకుంటూ కూలిపని చేస్తూ జీవనం గడుపుతున్నారు. అయితే గత కొద్దిరోజులుగా భార్య మాధవి పై అనుమానంతో తరచూ గొడవలు పడుతున్నారు. ఎప్పటిలాగే బుధవారం రాత్రి కూడా గొడవ జరిగింది. ఈ నేపధ్యంలో సుమారు రాత్రి 11గం లకు శివనాగేశ్వరరావు ఇంట్లో వున్న డంబుల్స్ తో భార్య మాధవిను హతమార్చాడు. తర్వాత తాను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న మల్కాపురం సిఐ సంఘటనా స్థలానికి చేరుకొని మృతులను పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ కి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

## నాటు సారా పులుపు ధ్వంసం



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని ఇరగయి. పంచాయితీ. నంద. గ్రామంలో పంచాయతీ సర్పంచ్. మాదల బుటిక్కి భర్త మాదల. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నంద గ్రామంలో పర్యటించి గ్రామంలో గల సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో మడ్డి కళ్ళు నాటుసారా.విక్రయిస్తున్న ఈ విషయాన్ని తెలుసుకుని సర్పంచ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మహిళ పోలీస్ మడ్డి కళ్ళు నాటుసారాను ధ్వంసం చేశారు ఇకపై ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని వాలంటీర్ లను సూచించారు.

## శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవం రెండవ గురువారం

# కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ వాసుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్స వాల్లో భాగంగా రెండవ గురువారం టౌన్ కొత్తరోడ్ లో కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మీ నరసింహచారి,మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్ రావు లు హాజరై సుమారు 4000 మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భ ముగా కార్పొరేటర్ లు మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపులు అందరిమీద ప్రసరించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో విశాఖ మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుల కేదారనాథ్, కందుల బద్రీనాథ్,రమేష్, యాదిగిరిశ్రీను, వరద శ్రీను,శంకర్, సూరిబాబు, సాజన్, బుజ్జి, విజయ, సీత,ఉమా, జానకి, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్లు అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయ భాను న్యూస్) : నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ ఆధ్వర్యంలో అరకులోయ మండల పరిధిలో సిఎహెచ్ స్కూల్ ఆవరణలో డుంబ్రి గూడ మండలానికి చెందిన వంతొర్ధ, చెలిమరువలస, అమలగూడా గ్రామాలకు చెందిన దివ్యాంగులైన కొర్రా చైతోన్, పాంగి బుజ్జిబాబు, తాంగుల రామ్మూర్తిలకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చేతుల మీదుగా ట్రైసైకిళ్లు పంపిణీ కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను సైతం చారిటబుల్ పౌండేషన్ సేవా కార్యక్రమాలు మన్య ప్రాంతానికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయని కొనియాడారు.

ఈ కార్య క్రమంలో అరకు వైసిపి మండల అధ్యక్షులు కొర్రా గాసి, మెంబర్ ఆఫ్ టెలిఫోన్ కమిటీ సభ్యులు శెట్టి వెంకటరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ మజ్జిగురు, పానిరంగని, వార్డు సభ్యులు కిరణ్‌కుమార్, వైసిపి సీనియర్ నాయకులు సమర్ది రఘునాథ్, ఎంటిఆర్ సాంబా, పెట్టేలి శుక్ర, సయ్యద్ అస్సాం తది తరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు సేంద్రియ పెరటి విత్తనాలు పంపిణీ



సింహాచలం (విజయభాను న్యూస్) : ఈ మధ్యకాలంలో మనం తినే కూరగాయల ధరలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి అంతేకాక కూరగాయల్లో వివిధ రకాల చీడపీడలు తెగుళ్లను నివారించడానికి వివిధ రసాయనాలు అధిక మోతా దులో పిచికారీ చేస్తున్నారు దీనివల్ల వాటి రసాయన ప్రభావాలు కూర గాయల మీద ఉంటాయి.మన ఆరోగ్యం మీద వాటి ప్రభావం ఉంటుంది.ఈ సమస్యలన్నింటినీ అధిగమించడం కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుట తగ్గించుకోవడం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటలు పెంపకమే మార్గం అని భావించి సామాజిక కార్యకర్త విజినిగిరి బాలభానుమూర్తి అధ్వర్యంలో కె.వి.సంతోష్ కుమార్ లోగిశ గణేష్ లతో కలసి సింహాచలం గోశాల లే అవుట్ గిరిజన కాలనీలో గల గిరిజనులకు అవగాహన కల్పించడంతోపాటు వారికి సేంద్రియ పెరటి విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు.

# రజిత వస్త్రాలంకరణ లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



విశాఖపట్టణం (విజయభాను న్యూస్) : వన్ టౌన్ ప్రాంతంలో కురుపాం మార్కెట్ వద్ద గల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో మార్గశిరమాస పూజా మహొత్సవముల్లో భాగంగా మార్గశిరమాస రెండవ లక్ష్మివారం (16-12-2021) సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు ప్రాతఃకాల ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు రజిత వస్త్రధారియై భక్తులకు దర్శనం ఇచ్చారు.

అంతరాలయంలో అమ్మవారి మూల విరాట్ వద్ద వెండి కొండల నడుమ అమ్మవారిని రజిత వస్త్రధారి వలే జెసిన ఏర్పాటు భక్తులను పరవశింప జేసినదిగా ఉంది. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్ష కార్య దర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ మాట్లా డుతూ మార్గశిరమాసంలో ప్రతీ లక్ష్మివారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, మహిళలచే సామూహిక పారాయణ ములు, కుంకుమ పూజలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈరోజు మహిళా భక్తులు సామూహిక శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం జేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ అస్థాన పురోహితులు ఆర్ బి బి కుమార్ శర్మ గా నేతృత్వంలో 150 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించినట్లు లిఉత్సవ కమిటి చైర్మెన్ శ్రీ ఆరిసెట్టి దినకర్‌లి తెలిపారు. కుంకుమా పూజలకి కావలసిన పూజాద్రవ్యములన్నీ దేవస్థానం వారు సమకూర్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు కట్టమూరి ప్రసన్న, కుంచం సత్యవతి, నాళం విజయ, దంగేటి భ్రమరాంబ, కులుకూరి శోభ, శైలజ, కొప్పాక మహాలక్ష్మి, అతఉచ్యుతాంబ మరియు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పారునాయుడు సేవలు అభినందనీయం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండలంలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడక లో ఎమ్‌పిటిసి తనయుడిగా మండల ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న వైసిపి జిల్లా కార్యదర్శి పోలవరపు పారునాయుడికి విశాఖలో పిఎస్ఆర్ వ్యాపార సంస్థ ఆద్వర్యంలో సన్మాన సత్కారాలు చేశారు.

పారునాయుడు ప్రజల పట్ల చూపుతున్న ఆధరాభిమానాలు, సేవలను గుర్తించి భవిష్యత్తులో పేద ప్రజలకు మరింత నిస్వార్ధ సేవలు అందించాలని సంస్థ సభ్యులు కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### కోవిడ్ అనంతర కాలంలో ఉపాధి పరిస్థితి

స్వయంగా చిన్న చిన్న సంస్థలను, పరిశ్రమలను ప్రారంభించిన వారు ఈ కోవిడ్ సంక్షోభ కాలంలో చితికిపోయారు. వారిలో చాలామంది తిరిగి కోలుకునే అవకాశాలు ఇప్పుడే కనిపిం చడంలేదు. ఒకసారి ఈ తరహా చిన్న ఉత్పత్తిదారులు సర్వమూ కోల్పోతే మళ్ళీ తిరిగి యథాతథ స్థితికి రావడం దాదాపు అసంభవం. మరోవైపు ప్రభుత్వం వీరిని ఆదుకోడానికి ఎటువంటి సంక్షేమ పథకాలనూ చేపట్టలేదు. కోవిడ్ ఉధృతి తగ్గిన తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ కోలుకుని వేగంగా పురోగమిస్తున్నదని ప్రభుత్వం, పాలకపక్ష పార్టీ తెగ ప్రచారం చేస్తున్నాయి. కోవిడ్ ఉపశమించాక ఎంతో కొంత మేరకు ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అనూహ్యమైనదేమీ కాదు. ఐతే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో ఆర్థిక పరిస్థితి మీద వచ్చిన అంచనాలను పరిశీలిస్తే మనం ఇంకా కోవిడ్ కు పూర్వ స్థితికి చేరుకోలేదని కనపడుతుంది.

ఇక ప్రభుత్వం నిర్వహించిన శ్రామిక తరగతుల సర్వే (పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే) చూస్తే గడిచిన మూడేళ్ళ కాలంలో శ్రామికులు వ్యవసాయేతర పనులనుండి తిరిగి వెనక్కి, అంటే, వ్యవసాయ పనుల వైపు మళ్ళుతున్న ధోరణి కనిపిస్తోంది. వ్యవసాయ రంగంలోని శ్రామికుల శాతం 2018-19లో 42.5 శాతం ఉంటే 2019-20లో అది 45.6 శాతానికి పెరిగింది. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగం నుండి శ్రామికులు వ్యవసాయేతర రంగాల వైపు చాలా పెద్ద ఎత్తున మరలిపోతూ వచ్చారు. ప్రధానంగా భవన నిర్మాణం, వ్యాపారం, హొటళ్ళు, కొద్ది మేరకు చిన్న ఉత్పత్తి రంగ పరిశ్రమల రంగాల లోకి వీరు ప్రవేశించారు. నిర్మాణరంగంలో స్పెక్యులేటివ్ పెట్టుబడులు పెద్దఎత్తున రావడం, ప్రభుత్వ వ్యయం కూడా మౌలిక వసతుల కల్పనలో పెరగడం ఆ రంగంలో వృద్ధికి తోడ్పడింది. ఐతే నిర్మాణ రంగంలో జోరు 2011-12 తర్వాత తగ్గిపోయింది. సరళీకరణ వలన వస్తూత్పత్తి రంగం బాగా పెరుగుతుందని, ఎగుమతులు పెరుగుతాయని ఆశించినా, ఆ విధంగా పెరుగుదల రాలేదు. చిల్లర వ్యాపార రంగమే ప్రధానంగా వ్యవసాయేతర ఉపాధికి అవకాశాలు కల్పించింది. కరోనా అనంతర కాలంలో కూడా నిర్మాణరంగం గాని, వస్తూత్పత్తి రంగం కాని, రవాణా రంగం కాని ఇంకా కోలుకోలేదు. అందుచేత ఇప్పుడు కూడా చిల్లర వ్యాపార రంగమే (రిటైల్ ట్రేడ్) వ్యవసాయేతర ఉపాధికి ప్రధాన వనరుగా ఉంది. కోవిడ్ కు మునుపు వస్తూత్పత్తి రంగంలో దాదాపు 4 కోట్ల మందికి పనులు ఉండేవి. కోవిడ్ కాలంలో, అంటే ఏప్రిల్ 2020 నాటికి కేవలం 2.1 కోట్ల మందికి మాత్రమే ఈ రంగంలో పనులు ఉన్నాయి. తిరిగి ఫిబ్రవరి 2021 నాటికి 3 కోట్లకు ఈ సంఖ్య పెరిగినా, మళ్ళీ ఆగస్టు 2021 నాటికి 2.8 కోట్లకు పడిపోయింది. ఈ విధంగా అటు నిర్మాణ రంగంలో కాని, వస్తూత్పత్తి రంగంలోకాని ఉపాధి అవకాశాలు బాగా తగ్గిపోవడంతో శ్రామికులు తిరిగి వ్యవసాయ పనులవైపు మరలవలసి వస్తోంది. అందుకే వ్యవసాయ కూలీల సంఖ్య పెరుగుతోంది.

కలవరపెట్టే ఇంకొక అంశం ఏమంటే, స్వయం ఉపాధి చూసుకునేవారి సంఖ్య పెరగడం. గ్రామాల్లో 59,5 శాతం, పట్టణాల్లో 37.8 శాతం, మొత్తం మీద సగటున 53.5 శాతం శ్రామిక ప్రజలు స్వయం ఉపాధి చేపట్టారు. రకరకాల పనులను చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకుని తమ తమ కుటుంబ సభ్యుల సహాయంతో ఆ పనులను చేపట్టేవారు చాలా మంది ఉన్నారు. వీరంతా స్వయం ఉపాధి రంగం కిందకు వస్తారు. మొదటి నుంచీ మన దేశంలో ఈ స్వయం ఉపాధి చూసుకునేవారు ఎక్కువే. ఐతే ఇటీవల వీరి శాతం మరింత పెరిగింది. ఈ విధంగా పెరగడాన్ని చూపించి ప్రభుత్వం ఆ తరగతుల ప్రజల ఆర్థిక స్వయం పోషకత్వం పెరిగిందని ప్రచారం చేసుకుంటున్నది. ఇంతకన్నా బూటకం ఇంకొకటి లేదు. వేతన శ్రామికులకు వచ్చే ఆదాయాల్లో కేవలం 54 శాతం మాత్రమే ఈ స్వయం ఉపాధి శ్రామికులకు వస్తున్నట్టు శ్రామిక సర్వే వెల్లడించింది.

నిజానికి మన దేశంలో ఆర్థిక అభివృద్ధి క్షీణిస్తున్నప్పుడు ఈ స్వయం ఉపాధి శ్రామికుల సంఖ్య పెరుగుతూ వుంటుంది. అదే ఆర్థిక వృద్ధి పుంజుకుని ఉద్యోగ అవకాశాలు పెరిగితే స్వయం ఉపాధి శ్రామికుల సంఖ్య తగ్గుతుంది. కొన్ని ఇతర దేశాలలో కూడా స్వయం ఉపాధి మీద బతికేవారి సంఖ్య పెరిగింది. కాని అక్కడ అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వారు స్వయం ఉపాధి కల్పించుకోగలిగారు. తమ ఆదాయాలను కూడా గణనీయంగా పెంచుకోగలిగారు. కాని ఇక్కడ మన దేశంలో పరిస్థితి వేరు. నయా ఉదారవాద శకంలో ఆర్థిక వృద్ధి వచ్చినా, దానికి తగిన మోతాదులో ఉపాధి కల్పన జరగలేదు. అందువలన ఉద్యోగాలను కోల్పోయి స్వయం ఉపాధి మీద ఆధారపడేవారు తిరిగి ఉద్యోగాలలోకి చేరే అవకాశాలు దాదాపు మృగ్యమైపోతున్నాయి.

ఇక స్వయంగా చిన్న చిన్న సంస్థలను, పరిశ్రమలను ప్రారంభించిన వారు ఈ కోవిడ్ సంక్షోభ కాలంలో చితికిపోయారు. వారిలో చాలామంది తిరిగి కోలుకునే అవకాశాలు ఇప్పుడే కనిపించడంలేదు. ఒకసారి ఈ తరహా చిన్న ఉత్పత్తిదారులు సర్వమూ కోల్పోతే మళ్ళీ తిరిగి యథాతథ స్థితికి రావడం దాదాపు అసంభవం. మరోవైపు ప్రభుత్వం వీరిని ఆదుకోడానికి ఎటువంటి సంక్షేమ పథకాలనూ చేపట్టలేదు.

# వైకాపా ప్రభుత్వంలో ముస్లింలకు అన్యాయం



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ని విశాఖ పార్లమెంట్ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ రహంతుల్లా, జనరల్ సెక్రటరీ మహమ్మద్ గౌస్ మర్యాదపూర్వకం గా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీలకు వైస్సార్సీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో చాలా అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వెలగపూడి ఎద్దేవా చేశారు. వైస్సార్సీపీ పార్టీ ఉన్న మా ముస్లిం మైనారిటీనాయకులు నోరు విప్పేయ్ పరిస్థితి లో లేరు అని, ముస్లిం సోదరులులకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు సక్రమంగా అందేవి అని, కానీ ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం జరగటం లేదు అని, కావున శాసన సభ్యులు గా మీరు ఈ అంశాలు అన్నిటికి గళం విప్పి, మా ముస్లిం సోదరులు సమస్యలు పరిస్కారంనికి కృషి చెయాలి అని కోరుచున్నామన్నారు.

# రాజకీయాలలో అజాతశత్రువు గా గుర్తింపు

## స్వర్గీయ కొణిజేటి రోశయ్య సంస్మరణ సభలో పాల్గొన్న నగర ప్రజాప్రతినిధులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వుడా చిల్డ్రన్ ఎరీనా నందు పైడా కృష్ణ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సంస్మరణ సభలో రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు అవంతి శ్రీనివాసరావు తో కలిసి పాల్గొన్న విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంతాప సభ లో అద్భుతమైన మానవునికి మరియు స్ఫూర్తిదాయకమైన నాయకునికి ముందుగా కన్నీటి నివాళులతో నా మనః పూర్వక నమస్సుమాంజులలు అర్పిస్తున్నాను అని అన్నారు. ఒక సాధారణ వ్యక్తిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన విద్యావేత్త, మేధావి, రాజనీతిజ్ఞులు, అంచెలంచెలుగా ఎంతో ఎత్తుకు ఎదిగి ఒదిగి ఉన్న ఆదర్శవాది, ఎన్ని పదవులు అధిరోహించినా అహంకారం లేని నిగర్వి, ప్రతిపక్ష పార్టీలు, ప్రత్యర్థులను సైతం తన వాక్చాతుర్యంతో శభాష్ అనిపించుకున్న అపర చాణిక్యులు, రాజకీయనాయకునికి పర్యాయపదంగా సూచింపబడిన మర్యాదస్తులు, నిగర్వి, స్నేహశీలి ,తెలుగు రాష్ట్రాలకు ఆణిముత్యం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలో పెట్టిన మహా నాయకుడు,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం తన చాకచక్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద దిక్కు గా ఉండి సవివరమైన పరిపాలనను సాగించిన ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ పదవికి వన్నెతెచ్చిన తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య మరణం యావత్ భారత దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని అన్నారు ముఖ్యంగా తెలుగు, తమిళ రాష్ట్రాల ప్రజల హృదయాల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని. వారు మన మధ్య లేరు అన్న విషయాన్ని ఇప్పటికీ మనం జీర్ణించుకోలేకపోతున్నాము. వారి అనుభవాలను, చేపట్టిన సంస్కరణలను ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరు గుర్తుచేసుకుంటూ ముఖ్యంగా విశాఖ నగరం అంటే వారు ఎనలేని ప్రేమ ను చూపించేవారు. అటువంటి మహా నాయకుడు మన మధ్య లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాము. వారు ఎక్కడ ఉన్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారు ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని వారికి మరొకసారి నా నమస్సుమాంజులలను అర్పిస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కంకటాల మల్లిక్, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ, కోలగట్ల వీరభద్ర రావు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, మాధవ్, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్చినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మధ్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్ల బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి: చతుర్ధశి పూర్తి (24-0)
కృత్తిక ఉ.11.01; వ.తె.4.43ల

శుక్రవారం
17-12-2021

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందుకుంటున్నాడు.

# గిరిజన పిల్లలకు పౌష్టికాహారం, పుస్తకాలు, బట్టలు పంపిణీ

అనంతగిరి (విజయభాను, న్యూస్) : సమిద సంస్థ ఆధ్వర్యంలో బైబిల్ టబర్నికల్ చర్చి అమెరికా వారి ఆర్థిక సహకారం తో రెండువందల తొంబై మంది పిల్లలకు పౌష్టిక ఆహారం, బుక్స్, పెన్నులు,పండ్లు, మాస్కు,శానిటేజార్స్, ప్రతి ఒక్కరికి ఒక జత బట్టల ను బొర్ర, చాప్పడి, కోనాపురం, పెద్దబిడ్డ, కపటి వలస, తాడిగూడ, బారుజోలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేశారు. కార్యక్రమం లో భాగంగా గురువారం స్థానిక పెద్దబిడ్డ సర్పంచ్ పెంటమ్మచేతులు మీదుగా పంపిణి చేయడంజరిగింది.ఈ కార్యక్రమం లో సమీద సంస్థకార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ అమెరికాకు చెందిన టి.బి.సి వారు సమీద సంస్థ చేపట్టిన కార్యక్రమాలుపరిశీలించి కరోనా సమయంలోసంస్థ చేసిన కార్యక్రమాలకు సపోర్ట్ గా ఐదువందలమంది గిరిజన పేద విద్యార్థులకు సహాయం అందేవిధంగా సహాయ, సహకారాలు అందించుటకు వారు నిర్ణయించుకొని పిల్లలు అభివృద్ధి కొరకు విద్య, ఆరోగ్య అభివృద్ధి చేయుటలో భాగంగా పై సహాయం చేయటం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో సమీద సంస్థఅధ్యక్షులు పి.రమణ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బుద్ధా రాజు,సంస్థ సిబ్బంది దేముడమ్మ, సింహాద్రి, అప్పలరాజు, బిడ్డ ప్రసాద్,సుధాకర్,చంటి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్తనాదాలు ఈ ప్రభుత్వానికి పట్టవా..?

- మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు
- అమరావతి రైతులకు మద్దతుగా టీడీపీ ర్యాలీ



చీడికాడ/దేవరాపల్లి, (విజయ భాను న్యూస్) : అమరావతి రైతుల ఆర్తనాదాలు ఈ ప్రభుత్వానికి పట్టవా ప్రభుత్వం అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మాజీ టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు డిమాండ్ చేశారు. అమరావతి రైతుల పాదయాత్ర సంఘీభావంగా గురువారం మండలంలోని చీడికాడ లో టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ, నెలల తరబడి అమరావతి రైతులు అమరావతినే రాజధానిగా కొనసాగించాలని పాదయాత్ర నిర్వహిస్తురన్నారు. ఈ పాదయాత్రకు అన్ని జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పునరాలోచించి అమరావతిని రాజధాని గా కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి పోతల రమణమ్మ, మండల మండల టిడిపి అధ్యక్షులు పోతల చిన్న నాయుడు, చిటిమిరెడ్డి సూర్యనారాయణ, రోగంలి మహేష్, టిడిపి నాయకులు పైలా ముత్యాలనాయుడు, రెడ్డి కాశి విశ్వనాథం, పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువతకు అదర్శం.. సేవకు నిదర్శనం వైస్ సర్పంచ్ అలమండ

- రాజకీయ గురువు జడ్పిటిసి పియస్ రాజు
- ఎమ్మెల్యే అధీప్‌రాజ్ సహకారంతో సర్పంచ్ సౌరధ్యంలో గ్రామాభివృద్ధి
- విజయభాను ప్రతినిధితో వైస్ సర్పంచ్ అలమండ



పరవాడ విజయభాను న్యూస్ : సేవకు నిదర్శనము అన్యాయానికి సింహస్వప్నంలా పేదముషిడివాడ వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు పనిచేస్తున్నారు అనడములో ఎటువంటి సందేహం లేదు..పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయితీ పచ్చిగొరువానిపాలెంలో ఎవరుకు ఏకష్టమొచ్చినా నీను ఉన్నాంటూ భరోసా కల్పించే వ్యక్తిగా అయన పేరు చెప్పుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. పుట్టికతోనే పేదరికంలో పుట్టిన అయన అంచెలు అంచెలుగా ఎదుగుతూ గ్రామంలోపలు సేవా కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. గ్రామంలో అలయాల అభివృద్ధికొరకు తనకు తోచిన సహయంచేసేవారు అన్నారు. గ్రామంలో ఎంతో మంది యువతకు అదర్శంగా వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు నిలుచారు అన్నారు. గురువారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ అలమండ నారాయణరావు 16వ సంవత్సరమే రాజకీయంలోకి రంగప్రవేశం చేసారు అన్నారు. తన రాజకీయ గురువు పరవాడ జిల్లా ప్రాదేశిక సభ్యులు పి.యస్ .రాజు అని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు ప్రస్తుత అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి అంటే తనకు ఏంతో ఇష్టమనీ అన్నారు. ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పెదముషిడివాడ పంచాయితీలో 11వ వార్డు మెంబర్ గా గెలిపొంది వైస్ సర్పంచ్ పీఠం దక్కించు కున్నారు అన్నారు. అప్పటినుండి పెదముషిడివాడ సర్పంచ్ పల్లానాగమణీ సౌరధ్యంలో స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సహకారముతో గ్రామంలో పలు అభివృద్ది కార్యక్రమాలు చేపట్టామనీ అన్నారు. గండివానిపాలెం నుండి నక్కవానిపాలెం వరకు వీదీలైట్లు ఏర్పాటుచేసామనీ అన్నారు. హైమాక్స్ దీపాలు ఏర్పాటుచేసామనీ తెలిపారు. పచ్చిగోరువానిపాలెంలో రెండు డ్రైనేజులు మంజూరు అయ్యాయి అన్నారు. 16లక్షలు వెచ్చించి సిసీరహదారులు రెండుంటిని పూర్తి చేసామనీ అన్నారు. వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసామనీ అన్నారు. వైసిపితోనే గ్రామాలు అభివృద్ధి చేందుతాయనీ ఈసందర్భంగా అయన తెలిపారు. ఇటువంటీ పలు అభివృద్దీకార్యక్రమాలుకు సహకరించిన పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డీ అదీప్ రాజ్ కు, పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ కు, పరవాడ జడ్పిటిసి పియస్ రాజ్ కు, పెదముషిడివాడ వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.

## బస్సు ప్రమాదం బాధితులను

# ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పశ్చిమ గోదావరి జిల్లా. అశ్వారావుపేట నుచి జంగారెడ్డిగూడెం వెళ్తున్న బస్ అదుపుతప్పి జల్లేరు కాలువలో, పడిన సంఘటన చాలా ప్రాణాలు పోయాయని చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని లోకేష్ యువజన పౌండేషన్

భీమిలి నియోజకవర్గం అధ్యక్షులు తుపాకుల సంతోష్ రాజా ప్రధాన కార్యదర్శి దౌలపిల్లి హరీష్ లు అన్నారు. గాయపడిన వారు. త్వరగా కోలుకోవాలని, ప్రభుత్వం చనిపోయిన వారి కుటుంబాలకు ఏభై లక్షలు నష్ట పరిహారం అందించాలని.అలాగే గాయపడిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# దోమలు నివారణకు చర్యలు

## సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజలు వ్యాధులు బారినపడకుండా, దోమలు నివారణకు చర్యలు తీసుకున్నామని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు. బుధవారం ఏషియన్ పెయింట్స్ ఆర్థిక సహయంతో పరిశ్రమ ప్రతినిధిలు పాగింగ్ మిషన్ ను పూడిమడక పంచాయితీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ హెచ్ ఆర్ శివప్రసాద్ , ఉప సర్పంచ్ గంగిరి రవి, వైసిపి నాయకులు పోలవరపు పారు నాయుడు, సూరాడ ధనరాజు, అర్జిల కాసు బాబు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



**తెలంగాణ, పోండిచేరి గవర్నర్ తమిళిసాయి సౌందరరాజన్ విశాఖ శంకరమఠం విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన ద్రోణంరాజు శ్రీవత్సవ్**

# ప్రభుత్వ ఉద్యోగుల ధర్నా




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఏపీ జేఏసీ, ఏపీ జేఏసీ అమరావతి, సంయుక్త కార్యాచరణ పిలుపు మేరకు గురువారం భీమిలి తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద భీమిలి జెఎసి చైర్మన్ ఎం. ఈశ్వర్రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎం.ఈశ్వర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరిగిందని ముఖ్యంగా పిఆర్సి, 7ఏ బకాయిలు ,మరియు సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జిపిఎఫ్ మరియు ఏపీ జి ఎల్ ఐ డిమాండ్ల సాధనకై ఈ పోరాటం ఎన్నో రోజులుగా జరగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ ఈశ్వర రావు ,డి టి త్రినాధ్ రావులు వచ్చి సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిజే ఏ సి మరియు ఏ పి జే ఏ సి అమరావతి చైర్మన్ , కన్వీనర్ లు ఎం ఈశ్వర రావు ,వై. నూకరాజు, కె ముత్యాల రావు, ఇతర సంఘ సభ్యులు ఐ. గోవింద రావు, కోటేశ్వర రావు ,ఇతర టీచర్ల సంఘం నాయుకులు మురళీ,ఎం పి టి ఎఫ్ నాయుకులు ఎల్ .కనకేశ్వర రావు,యు టి ఎఫ్ నాయకులు వి.రాంబాబు,డి నాగేశ్వర రావు, ఎస్టియు నాయకులు జగదీష్ ,టీచర్ల సంఘం నాయుకులు ఎం వి కృష్ణా రావు, అర్ సన్యాసి రావు,యు టి ఎఫ్ నాయుకులు అంబేద్కర్ ,వి.రాము,ఏ పైడిరాజు, మరియు ఇతర డిపార్ట్ మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సత్యదేవుని మెట్లోత్సవం





అన్నవరం (విజయభాను న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అన్నవరం రత్నగిరి వాసుడు సత్యదేవుని 'మెట్లోత్సవం' ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా గురువారము త్తయిదువులు పూసిన పసుపు,కుంకుమ,పుష్పాల అలంకరణ,ఆపై కర్పూర హారతి,నైవేద్యంతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి.భక్తులు ప్రతి మెట్టునూ స్వామి వారి అంశగా భావించి పూజించా రు.ఉదయం 8 గంటలకు సత్యదేవుడు,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మెట్ల మార్గంలో పల్లకీ మీద ఊరేగిస్తూ కొండ దిగువకు తీసుకువచ్చారు.ప్రత్యేక పూజ ల అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ,కోలాట నృత్యాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.

అనంతరం తొలిపావాంచాల వద్ద మండపంలో గల శ్రీ స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఉదయం 9.30 గంటలకు శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద గల తొలి మెట్టును ముత్తయిదువులు పసుపు, కుంకుమ,పూలతో అలంకరించగా ఈఓ వేంద్ర.త్రినాధరావు దంపతులు కొబ్బరికాయ కొట్టి,మెట్టు కు హారతి ఇచ్చి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు.ఆ హారతి ఇచ్చిన మెట్ల మీదు గా స్వామి,అమ్మవార్లను పల్లకీ మీద ఊరేగించారు. అనంతరం ముత్తయిదువులు ప్రతి మెట్టుకు పసుపు కుంకుమ,పూలతో అలంకరించగా పండితులు ఒక తమలపాకుపై హారతి కర్పూరం, మరో తమలపాకుపై పటికబెల్లం నివేదించగా భక్తులు ఆ హారతి వెలిగించి, స్వామి,అమ్మవార్లను ఆ మెట్ల మీదుగా ఊరేగించారు.ఇలా మొత్తం 450 మెట్లకు పూజలు చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.

చివరగా అనివేటి మండపం మెట్ల వద్ద హారతి వెలిగించడంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో వేదపండితులు ముష్టి కామశాస్త్రి,గొల్లపల్లి ఘనాపాఠీ మరియు సత్యదేవుని ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్, స్పెషల్ గ్రేడ్ వ్రతపురోహితులు ముత్య సత్యనారాయణ, దేవస్థానం ఏసి రమేష్ బాబు,ఏఈవో ఎం.కె.టి.వి.కె.ప్రసాద్,పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు బలువు.సత్య శ్రీనివాస్,పెండ్యాల.భాస్కరరావు మరియు దేవస్థానం సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేలుకొలుపు కార్యక్రమం జయప్రదం చేయండి

## పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ (విజయభాను న్యూస్) : నేటి నుండి జనవరి 15వతేదీ వరుకు మేలుకొలుపు కార్యక్రమం నిర్వహిస్తామనీ పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు తెలిపారు.దీంట్లో బాగంగా గురువారం మధ్యహ్నం 12.30 గంటలకు సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, సమరసత సేవా పౌండేషన్ మరియు గ్రామ పెద్దలు అద్వర్యంలో

పరవాడ రామాలయం అలయం వద్ద నెల గంట పెట్టడం జరిగింది. మేలుకొలుపు కార్యక్రమం నేడు ఉదయం 4గంటలుకు రామాలయం దగ్గర నుండి ప్రారంభం జరుగుతుంది అని భక్తులు అందరూ ఈకార్యక్రమంలో పాల్గోనీ మేలు కొలుపు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలానీ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బండారు రామారావు ,మాజీ ఉపసర్పంచ్ పోతల అప్పలనాయుడు, పెద్దచెరువు అయకట్టు దారుల ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనువాసురావు, సమరసత సేవాపౌండేషన్ కన్వీనర్ చిరికి అప్పారావు, ఉప కన్వీనర్ వానపల్లి అప్పలరాజు, పరవాడ లోవరాజు,రాజు ,వి.రేవతి మరియు భక్తులు తథితర్లు పాల్గోన్నారు.

# జేఏసి జెండా ఆవిష్కరణ



అనంతగిరి (విజయభాను న్యూస్) జేఏసీ ఏర్పాటు అయి.. రెండేళ్లు పూర్తి అయినా సందర్భంగా జెండాను మండల కేంద్రం లోని జేఏసీ నాయకులు, ఎంపీపీ, నీలవేణి, జడ్పీ టీ సి, దీసరి గంగరాజు, చేతులు మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో ఈశ్వర్రావు, సన్యాసిరావు, గురుదొర, దేముడు, గుబాయి త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి చెంతకు చేరిన జీసీసి తేనె

## నాడు జీసీసి చైర్ పర్సన్ శోభా స్వాతీ రాణి వినతి పై స్పదించి ఆదేశాలు ఇచ్చిన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి



అనంతగిరి (విజయభాను న్యూస్) : గిరిజన సహకార సంస్థ చైర్ పర్సన్(జీసీసీ) శోభా స్వాతిరాణి తిరుమల పర్యటనలో టీటీడీలో గిరిజన కార్పొరేషన్ జిసిసి ఉత్పత్తులకు అవకాశం కల్పించాలని, టీటీడీ చైర్మన్ పెద్దలు వైవి.సుబ్బారెడ్డిని కోరిన విధంగానే టీటీడీ వారి కార్యాలయం నుండి అధికారి కముగా 1800 కేజీల తేనె స్వామివారి అభిషేకానికి మరియు ఇతర దేవాలయాల అభిషేకాలకు పంపిణీ చేయ వలసిందిగా అధికారిక ఉత్త ర్వులు డా.శోభా స్వాతి రాణి పేరుతో జిసిసి కార్యా లయానికి పంపించడం జరి గింది. టీటీడీ నిర్ణయం వలన గిరిజనులకు ఆర్థికం గా మేలు జరుగ నుండటం శుభ పరిణామం అని చెప్పవచ్చు.

గిరిజనులు ప్రకృతి వ్యవ సాయంతో ఆర్గానిక్ పద్ధతిలో తయారు చేసిన తేనె 'తిరుమల వెంక టేశ్వర స్వామి' సేవకు అవకాశం కల్పించిన టీటీడీ చైర్మన్ గౌరవ పెద్దలు సుబ్బా రెడ్డికి గిరిజనుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసు కుంటు న్నామని గిరిజన సహ కార సంస్థ చైర్పర్సన్ డాక్టర్ శోభస్వాతీరాణి(జీసిసి) తెలిపారు.

# కనక మహాలక్ష్మి అమ్మవారి వారి మార్గశిరమాసోత్సవం రెండవ గురువారం జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా ప్రసాదం పంపిణీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కనక మహాలక్ష్మి అమ్మవారి వారి మార్గశిరమాసోత్సవాల్లో భాగంగా రెండవ గురువారం సందర్భంగా ఎస్కేఎంఎల్ హార్డ్ వేర్ షాప్ అధినేత లు సీ హెచ్ సత్యనారాయణ,మణి దంపతుల అధ్వర్యంలో జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా టౌన్ కొత్త రోడ్డు దగ్గర భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపైనా ప్రసరించాలని ఆకాంక్షించారు.అమ్మవారి దయతో విశాఖ మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు విలూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు కళాజాత రూపంలో అవగాహన కల్పించారు. మండలంలోని తామరం ఇమ్మానుయేలు కళాశాల ఆవరణలో విద్యార్థులకు కళాజాత, మ్యాజిక్ షో రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక మోసాలపై వివరించారు. నాబార్డు, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కళాజాతలో రూపే కార్డులు, మొబైల్ బ్యాంకింగ్, సురక్షా, జీవనజ్యోతి యోజన పథకాలపై అవగాహన కల్పించారు.

# మహా పాదయాత్రకు మద్దతుగా టీడీపీ ర్యాలీ




వి.మాడుగుల (విజయభాను న్యూస్) : టిడిపి మహా పాదయాత్రకు మద్దతుగా గురువారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో టీడీపీ ఇన్చార్జి పి వి జి కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుప్పాల అప్పలరాజు, కసిరెడ్డి అప్పలనాయుడు రెడ్డి సన్యాసినాయుడు, బత్తి రమణ, గొల్లవిల్లి శ్రీరామమూర్తి, నందా రపు సన్యాసిరావు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

# 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం & 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డేరింగ్ & డాషింగ్ ఎమ్మెల్యే నిత్యం ప్రజాసేవకుడు, ప్రజల మనిషి విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాగావంశం డైరెక్టర్ కనకల ఈశ్వర్ మరియు రాష్ట్ర స్వచంధ్రప్రదేశ్ డైరెక్టర్ నీలాపు లక్ష్మి అరుణ శ్రీ అడ్వకేట్ సతీష్ అరుగుల రాజకుమార్ బొట్ట రాము మధుపాడ చలం నాయుడు వంగ కుమారి మాడుగుల అరుణ మరియు 29వ వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడూ మూతపడి ఉంటున్న

# వ్యవసాయశాఖ కార్యాలయం



అనంతగిరి విజయభాను న్యూస్ : గురువారం నాడు పన్నెండున్నర గంటలు కావస్తున్న తెరుచు కోని వ్యవసాయ శాఖ కార్యాలయం. కార్యాలయపు పనులకోసం వస్తు తిరిగి వెళ్ళి పోతున్న గిరిజనులు వ్యవసాయ శాఖ కార్యాలయం ఎప్పుడూ మూతపడే ఉంటుంది. దీనిపై అధికారులు స్పందించాలని గిరిజన రైతుల కోరుకుంటున్నారు.

# గంజాయి సాగు నివారణకు కళా జాతర



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని చొంప్పి.పంచాయితీ చొంప్పి చంపి గ్రామంలో. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గంజాయి సాగును అరికట్టేందుకు గురువారం అరకు వ్యాలీ. పోలీస్ వారి ఆధ్వర్యంలో కళా జాతర నిర్వహించారు పంచాయతీ సర్పంచ్ చేతుల మీదుగా ప్రచారరథం ద్వారా గంజాయి సాగు చేయడం గానీ రవాణా చేయడం వంటి మీ గాని చెయ్యరాదాని కళాజాతర ద్వారా ప్రజలకు అవగాహన పరిచ్చారు.

ఈ కార్య క్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరాపల్లిలో ఘనంగా దీవెన క్రిస్మస్ వేడుకలు

## - రూ. 25వేలు విరాళమిచ్చిన పైలా ప్రసాదరావు





దేవరాపల్లి (విజయభాను న్యూస్) : సమాజానికి శాంతి, ప్రేమను ప్రభోదించిన శాంతి దూత యేసు క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. దేవరాపల్లిలోని జీసస్ డిసైపుల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దీవెన క్రిస్మస్ వేడుకలకు పైలా ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీవెన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రూ.25 వేల రూపాయలను విరాళంగా అందించి సహకారం అందించిన పైలా ప్రసాదరావు సేవలను కొనియాడి సత్కరించారు. ఈ సంధర్భంగా జరిగిన ప్రార్ధనల్లో పాల్గొని మాడుగుల నియోజకవర్గ క్రైస్తవ సోదరి, సోదరమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య ప్రసంగికులుగా హాజరైన జీవన రాయ్ ను పైలా చేతుల మీద సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రసంగికులు స్టీఫెన్ ప్రసాద్, దేవరాపల్లి పాస్టర్స్ ఫెలో షిప్ ప్రెసిడెంట్ బి. సాల్మన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఆర్. దేవరాజు, సెక్రటరీ ఎస్. డేవిడ్ రాజు, ట్రెజరర్ జాన్ విక్టర్, లెక్కల సత్యనారాయణ, పైలా యువసేన అధ్యక్షుడు గట్రెడ్డి కొండలరావు, విస్సారపు వెంకటేష్, పల్లా సంతోష్ ,అధిక సంఖ్యలో దైవ జనులు, ప్రజలు హాజరయ్యారు.



# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా మార్గశిర మాసంలో 40 కేజీలు ప్రసాదం పంపిణీ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కో-ఆపరేటివ్ బ్యాంక్ టౌన్ కొత్త రోడ్డు వారు మార్గశిర మాసం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా గత పది సంవత్సరాల నుండి మార్గశిర మాసంలో నాలుగు లక్షలు ప్రతి లక్ష వారం 40 కేజీలు ప్రసాదం ఒక్కొక్క ఒక్కొక్క రకం అమ్మవారి దర్శనం చేసుకొని వచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ చేస్తున్నారు . కోపరేటివ్ బ్యాంక్ స్టాఫ్ ప్రతి ఒక్కరు ఈ ప్రసాదం నాకు అయినా తమ వంతు ఖర్చులు బ్యాంక్ స్టాఫ్ భరిస్తూ భక్తులకు పంచడం జరుగుతుందని వైస్ చైర్మన్ భాస్కర్ రావు గంగాభవాని బ్రాంచ్ మేనేజర్ తిరుమల రావు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యం లో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు



అన్నవరం (విజయభాను న్యూస్): నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో దేశభక్తి మరియు జాతీయ నిర్మాణం పై జరుగుతున్న ఉపన్యాస పోటీలులో స్థానిక జిల్లాలో గల అనేక మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని వాళ్ల ప్రతిభను కనబరిచారు. తుని మరియు శంకవరం బ్లాక్ నుండి కూడ విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఎమ్. లక్ష్మి ప్రసన్న మరియు ద్వితీయ స్థానంలో పి. గౌతమి ఆదిత్య డిగ్రీ కళాశాల తుని నుండి పాల్గొని విజేతలుగా నిలిచారు. వీరిని నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తుని బ్లాక్ సభ్యులు ఎస్ సత్య సూర్య, ఎస్. సాయి బాబు, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ షా ఉద్దీన్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కే. తమ్మారావు అభినందించారు ప్రథమ స్థానంలో నిలిచిన ఎమ్. లక్ష్మి ప్రసన్న ఈ నెల 17 వ తేదీన నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర కార్యాలయం గుంటూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనుంది. ఈ పోటీలలో నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది మరియు వాలం టరీలు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంపీపీ బకా ఈశ్వరి



అరకులోయ (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలోని డుంబ్రిగుడ మండలంలో మండల ఎంపీపీ సొంత సెగ్మెంట్ అయన సోవ్వ పంచాయితీ సాగిరివలస గ్రామం లో గురువారం వర్క్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్వ్ ద్వారా వృద్ధులకు మహిళలకు డుంబ్రిగుడ మండలం ఎంపీపీ బాకా.ఈశ్వరి బిగారి చేతులు మీద దుప్పట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడా మండలం యువజన సీనియర్ నాయకులు, బకా సింహాచలం వర్క్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ టీ.సల్మాన్బియోల ఆరాధనా టీమ్ పాస్టర్: జగన్ మోహన్ రావు.రామన్న, సత్యనారాయణ, శ్రీదేవి.వై యస్ ఆర్ కాంగ్రెస్ మండలం నాయకులు పి.నరసింగరావు,సునీల్మం డలం ఎంఎల్ఓ కుమార్గ్రామ వార్డు సభ్యులు కొర్ర.దొన్నుగ్రామ నాయుడు ఆనందరావు గ్రామ వాలంటీర్ రాజు గ్రామస్థులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చక్రవర్తిని సన్మానించిన మైనార్టీ మోర్చా



మధురవాడ : కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అందుకోగలమని అందుకు నిదర్శనమే భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తూ భారతీయ నౌకాయాన షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ గా నియమితులైన K.N.P. చక్రవర్తి నిదర్శనమని పార్టీవిశాఖ పార్లమెంటరీ మైనార్టీ మోర్చాఅధ్యక్షుడు తాతపూడి ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో సీనియర్ నాయకులుసన్యాసిరావు, ఆల్బర్ట్, మైనార్టీ మోర్చా ఇన్చార్జి చొక్కాకుల రాంబాబు ముఖ్యఅతిథిలుగా హాజరై ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ మోర్చా రాష్ట్రఎగ్జిక్యూటివ్ నెంబర్ సిహెచ్ రాజబాబు, కనకరాజు, సుహాసిని, నెహెమ్యా, సాయి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మళ్ళా కుటుంబానికి శుభం జరగాలని హనుమాన్ వ్రతం



ములగాడ : ( విజయభాను న్యూస్ ) : మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ వైకాపా ఇంచార్జ్ డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ కుటంబానికి శుభం జరగాలని గురువారం జింక్ ఆంజనేయ స్వామి గుడిలో 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య హనుమాన్ వ్రత పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 58వ వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, మార్కెటింగ్ సభ్యులు తోనంగి రమణి, చిన్న సత్యనారాయణ, పిలక రమణ, జగన్నాధం, కన్నబాబు, కోట కృష్ణ, జగన్ పిలక ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ లు కఠారి అనిల్ కుమార్ రాజు, వెంకటరమణ, ఉషశ్రీ,వైకాపా నాయకులు బులుసు జగదీష్, నీలి రవి, పైడిరమణ, వసంతల అప్పారావు, మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటి అడ్వాన్స్‌డ్ కార్డియాక్ క్యాథ్రేషన్ ల్యాబ్‌ను ఏర్పాటు

### - శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అడ్వాన్స్‌డ్ క్యాథ్ ల్యాబ్‌ను ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి



తిరుమల / తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్‌డ్ కార్డియాక్ క్యాథ్రేషన్ ల్యాబ్‌ను గురువారం టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. ముందుగా శ్రీవారు, శ్రీ పద్మావతి అమ్మవారి చిత్రపటానికి పూజలు చేసి ల్యాబ్‌కు ప్రారంభోత్సవం చేశారు. ల్యాబ్‌లోని వైద్యవ్యవస్థ పనితీరును డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని అక్టోబరు 11న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించినట్టు తెలిపారు. ఆసుపత్రిలో 40 ఐసియు బెడ్లు, 30 సాధారణ బెడ్లు కలిపి మొత్తం 70 బెడ్లు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు రెండు నెలల కాలంలో 16 ఓపెన్ హార్ట్ సర్జరీలను స్పెషలిస్టు డాక్టర్లు విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. ఆపరేషన్లు చేయించుకున్నవారిలో 25 రోజుల వయసు గల చిన్నారుల నుండి 18 ఏళ్ల వరకు గల యువత ఉన్నారని, శ్రీవారి ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఇంకా 170 మంది చిన్నారులు ఆపరేషన్ల కోసం వెయిటింగ్ లిస్టులో ఉన్నారని వెల్లడించారు. దేశంలోనే మొదటిసారిగా అడ్వాన్స్‌డ్ కార్డియాక్ క్యాథ్రేషన్ ల్యాబ్‌ను ఇక్కడ ఏర్పాటు చేశామని, ఇందుకోసం రూ.5 కోట్ల నుండి రూ.6 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. ఈ ల్యాబ్ ద్వారా పుట్టుకతో ఏర్పడే గుండె రంధ్రాలను ఆపరేషన్ అవసరం లేకుండా కీహోల్ విధానంలో పూడ్చడం జరుగుతుందన్నారు. ఈ విధానం వల్ల 24 గంటల్లోనే రోగులను డిశ్చార్జి చేస్తారని, వారంలోపు పిల్లలు యథావిధిగా పాఠశాలకు వెళ్లడం తదితర పనులు చేసుకోవచ్చని వివరించారు. ఈ ఆపరేషన్లు అన్నింటినీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తున్నట్టు తెలిపారు. నెలకు 100 ఆపరేషన్లు చేసేందుకు తగ్గట్టుగా అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, వైద్య సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించామన్నారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణానికి చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. అంతకుముందు ఐసియు వార్డులు, సాధారణ వార్డులను పరిశీలించి చిన్నారుల తల్లిదండ్రులతో ఛైర్మన్ మాట్లాడారు. పీలేరుకు చెందిన సుహాన(2) తల్లి సైదాని, వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగుకు చెందిన శ్రావణ్‌రెడ్డి(3నెలలు) తల్లి భార్గవి, వరంగల్‌కు చెందిన చిన్నారి తల్లి రాధ తదితరులు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో తమ పిల్లలకు గుండె ఆపరేషన్లు ఉచితంగా జరిగాయని చెప్పారు. వైద్య సౌకర్యాలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, బర్డ్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డెప్పరెడ్డి, సిఎస్ ఆర్ఎమ్ఓ శేష శైలేంద్ర, చిన్నపిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్, ఏఈవో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.





**ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తిరుమల పైకి వెళ్లే ఘాట్ రోడ్డులో కొండ చరియలు విరిగిపడి ధ్వంసమైన ప్రాంతాలలో పునర్నిర్మాణ పనులను గురువారం పరిశీలించిన టీటీడీ ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, టీటీడీ అధికారులు.**

# శిల్పారామంలో ప్రారంభమైన హ్యాండ్లూమ్ మేళా



మధురవాడ : దేశవిదేశాలలో చేనేత ఉత్పత్తులకు ఎంతో ఆదరణ ఉందని నాణ్యమైన వాటిని తయారు చేస్తూ చేనేత రంగం అభివృద్ధిలో అడుగులు వేస్తుందని చేనేత సహకార సంఘం డిప్యూటీ డైరెక్టర్ హిమజ కుమార్ అన్నారు. గురువారం మధురవాడ శిల్పారామం జాతరలో ఆయన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ మేళ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుండి 30 వరకు 15 రోజుల పాటు శిల్పారామంలో ఆలిండియా హ్యాండ్లూమ్ క్రాఫ్ట్స్ మేళా 2021 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 60 నుంచి 70 మంది చేనేత కార్మికులు తమ ఉత్పత్తుల నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అలాగే కోవిడ్ నిబంధ%శీ%నలపై అవగాహన కల్పించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు, ఎన్నో రకాల డిజైన్లతో అందర్నీ ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన ఉత్పత్తులు తక్కువ ధరలకే అందిస్తున్నామని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గురుప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ టిఎస్ఎన్ రెడ్డి తదితరులు పాల్గున్నారు.

# అమ్మాయిల వివాహ వయసు 21 సం॥ లకు పెంచడం శుభసూచకం

### - బీజేపీ సిటీ వైస్ ప్రెసిడెంట్ వి.లలిత



విశాఖసిటీ (విజయభాను న్యూస్) : అమ్మాయిల వివాహ వయసు కాలపరిమితిని 18 సంవత్సరాలనుండి నుంచి 21సం,, కి పెంచటం అన్నది అమ్మాయిలకి శుభపరిణామమని బీజేపీ సిటీ వైస్ ప్రెసిడెంట్ వి లలిత ఆనందాన్ని వ్యక్తం చేశారు.దీనికి కి మహిళ లోకం వర్షిస్తుంది ది అమ్మాయిలు వారి చదువులు పూర్తి చేసి చదువు యొక్క సామర్థ్యమును సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతుంది అంతేకాకుండా పెళ్లయిన తర్వాత ఆడపిల్ల ఆరోగ్య పరిస్థితి దారుణంగా మారుతుంది శారీరక దృఢత్వాన్ని కూడా పెంపొందించుకోవడానికి ఈ వివాహ వయస్సు కాలపరిమితి ఎంతో ఉపయోగ పడుతున్నది వారి బాల్యాన్ని కూడా తల్లిదండ్రులతో ఎక్కువ కాలం గడపవచ్చు మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# ఉద్యోగ సంఘాలు సీఎంను కలిసిన తర్వాతే పీఆర్సీపై ప్రకటన

అమరావతి: రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఆర్థిక మంత్రి, సీఎస్ ఈరోజు ఆయా సంఘాలతో మరోసారి సమావేశవుతారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎంతో ఉద్యోగ సంఘాల సమావేశం ఈరోజు ఉండదని చెప్పారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలసి సీఎం జగన్‌తో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సజ్జల మీడియాతో మాట్లాడారు. నిన్న ఉద్యోగ సంఘాలతో చర్చించిన అంశాలతో పాటు ఉద్యోగులకు ఎంత మేర పీఆర్సీ ఇవ్వాలనే దానిపై సీఎంతో చర్చించామన్నారు.

ప్రస్తుతం ఉద్యోగులకు 27శాతం ఐఆర్ ఇస్తున్నామని.. గ్రాస్ వేతనం తగ్గకుండా చర్యలు తీసుకుంటామని సజ్జల చెప్పారు. ఉద్యోగుల మిగిలిన డిమాండ్లపైనా చర్చించామని.. అన్నింటినీ క్రమంగా పరిష్కరిస్తామన్నారు. కరోనా పరిస్థితుల వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగాలేదని చెప్పారు. ఉద్యోగులకు ఇప్పుడిస్తున్న ఐఆర్ 27 శాతం కంటే ఎక్కువగానే లబ్ధి చేకూరేలా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్నారు. రేపటికి పీఆర్సీపై చర్చల ప్రక్రియ పూర్తికావొచ్చని సజ్జల తెలిపారు. రేపు లేదా సోమవారం ఉద్యోగ సంఘాలతో సీఎం చర్చలు ఉండొచ్చని.. సంఘాల నేతలు సీఎంను కలిసిన తర్వాతే పీఆర్సీపై ప్రకటన ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# పసి పిల్లలను రక్షిద్దాం

### అనాథ శిశువులకు అప్పన్న హస్తమందిస్తున్న ప్రభుత్వం ఎంపీపీ ఆరంగి మురళీధర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నరసన్నపేట మండలంలో ఆంధ్రప్రదేశ్ స్త్రీ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పసి పిల్లలను రక్షిద్దాం అనే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఆరంగి మురళీధర్. ఈ భాగంగా ఉయ్యాల కార్యక్రమాన్ని ఆరంగి మురళీధర్ ప్రారంభించారు. నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో ఉయ్యాల కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక అనాథ పిల్లలను దత్తత తీసుకుని వారిని చట్ట ప్రకారం పిల్లలులేని తల్లిదండ్రులకు వారిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. సమాజంలో అవాంఛిత గర్భం వలన తమ పిల్లలను అనాథలుగా మారుస్తున్న తరుణంలో అటువంటి అనాధ పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇటీవల కాలంలో అవాంఛిత గర్భం ధరించిన వారు అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన వారు పుట్టిన బిడ్డలను వారిని పెంచేందుకు అవకాశం లేకపోవడంతో ముళ్ల పొదల్లో చెరువులలో అజ్ఞాత ప్రదేశాలలో తమ పిల్లలను విడిచి పెట్టేస్తున్నా సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయని అన్నారు. అటువంటి అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని వారికి అన్ని విధాలా ఆదుకోవడమే కాకుండా పిల్లలు లేని దంపతులకు చట్టప్రకారం వారికి దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఆయన స్పష్టం చేశారు. ఈ భాగంగా ఉయ్యాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, రాష్ట్ర పోందర, కూరాకుల చైర్మన్ ప్రతినిధి రాజాపు అప్పన్న మరియు మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు యాళ్ల కృష్ణం నాయుడు ఎంపీడీవో రవికుమార్, ఐసిడిసి పిఓ నాగరాణి, అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కప్ క్రికెట్ కోసం పోర్ట్ స్టేడియంను పరిశీలించిన కె కె రాజు, ఏయూ వీసీ



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించ నున్న వైయస్సార్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిమిత్తం పోర్ట్ స్టేడియం లో గల క్రికెట్ స్టేడియం గురువారం నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి లు కలిసి పరిశీలించారు..

# సివిల్ సర్వీస్ ఎంపిక చేసుకోవడమే సవాల్

**- శిక్షణలో ఉన్న ఐఏఎస్ లకు పోర్టు కార్యకలాపాల పై అవగాహన కలిగిస్తున్న పోర్టు చైర్మన్ కె.రామమోహనరావు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శిక్షణలో ఉన్న 18 మందితో కూడిన ఐఏఎస్ ల బృందం తమ శిక్షణలో భాగంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు ను గురువారం సందర్శించింది. పోర్టు చైర్మన్ కె.రామమోహనరావు శిక్షణలో ఉన్న ఐఏఎస్ లకు స్వాగతం పలికారు.పోర్టు పరిపాలనా కార్యాలయంలోని బోర్డ్ రూంలో ట్రైనీ ఐఏఎస్ లతో చైర్మన్ సమావేశ మయ్యారు. వారి విద్య సంబంధ విషయాలను అడిగి తెలుసుకున్నారు. కెరీర్ కోసం సివిల్ సర్వీసెస్ ను ఎంపిక చేసుకోవడం వెనక ఉన్న ప్రేరణ, సివిల్ సర్వీసెస్ కు ఏ విధంగా సన్నద్ధమయ్యారు అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోర్టులోని మౌలిక వసతులు, ఎగుమతులు , దిగుమతులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. పోర్టు లో ఆధునికీకరణ, యాంత్రీకరణ అంశాలను, 100 శాతం సోలార్ విద్యుత్తు వినియోగిస్తున్న తీరును వారికి తెలియజేశారు. పోర్టు అంతర్గత అవసరాలకోసం వినియోగిస్తున్న నీటిశుద్ధి ప్రక్రియను వివరించారు. పెట్టుబడి అవకాశాలు, ఎగుమతులు, దిగుమతుల మెరుగుదలకు సంబంధించి అందుబాటులో ఉన్న అంశాలను చైర్మన్ వారికి వివరించారు. ఈ సందర్భంగా శిక్షణా ఐఏఎస్ లు పోర్టు కు సంబంధించిన పలు విషయాలను చైర్మన్ రామమోహనరావు ను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోర్టు సెక్రెటరీ టి. వేణుగోపాల్ తోపాటు పలు శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.




# క్రీడాకారులకు నాణ్యమైన భోజనం

**పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారం అందించే విధంగా ప్రణాళిక**

**భోజన నాణ్యతను పరిశీలించిన అధికారులు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జగనన్న క్రికెట్ టోర్నమెంట్-వైఎస్ఆర్ కప్ 2021లో క్రీడాకారులకు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రత్యేక ప్రణాళికతలో పనిచేస్తు న్నట్లు వైఎస్ ఆర్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. గురువారం మద్యాహ్నం క్రీడా కారులకు అందించే భోజన నాణ్యతను ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌లతో కలసి పరిశీలించారు. పూర్తిస్థాయిలలో పరిశుభ్రమైన పరిసరాలలో సిద్ధం చేసిన ఆహారాన్ని ప్రత్యేకమైన పాకింగ్‌తో క్రీడాకారులకు అందిస్తారు. విభిన్న మైదానాలలో జరిగే పోటీలకు అనుగుణంగా వీరికి భోజనం అందించే విధంగా ప్రత్యేకమైన ప్యాకింగ్,రవాణాకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. శుచిగా, రుచిగా, పోషకాలతో కూడిన ఆహారాన్ని క్రీడాకారులకు అందించే దిశగా ప్రత్యేకంగా మెనూను సైతం ఖరారు చేశారు. కార్యక్రమంలో శీలం లక్ష్మణ్, మిలీనియం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విశాఖలోని 98 వార్డుల నుంచి 490 టీంలు ఈ మెగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. మెత్తం 8300 క్రీడాకారులకు టోర్నమెంట్‌లో ఉదయం టిఫిన్, మద్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారంగా బజ్జీ, పకోడి, సమోసా అందించనున్నారు.

**మెనూ వివరాలు....**

ఉదయం అల్పాహారంలో ఇడ్లీ, వడ, కిచిడి, టమాటాబాత్ రెండు రకాల చట్నీలతో అందిస్తారు

మద్యాహ్నం భోజనంలో వెజ్‌దమ్ బిరియాని, కర్డ్‌రైస్, కుర్మా, రైతా, పచ్చడి, అరటి పండు అందిస్తారు. వీటిలో జీర రైస్, వెజ్ పలావ్, ఆకుకూరపప్పు, కూర, సాంబార్ రైస్, కర్రిలీవ్స్ రైస్ వంటివి ఒక్కో రోజు అందిస్తారు.

# దేశంలో 38 కోట్ల మంది అసంఘటిత కార్మికులు

***- రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు***

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : దేశంలో 38 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నట్లు కార్మిక శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలి గురువారం రాజ్యసభకు తెలిపారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2017-18లో జరిపిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో ఈ విషయం స్పష్టం అయినట్లు చెప్పారు. ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పెన్షన్ పథకం కింద డిసెంబర్ 9నాటికి దేశంలో 45.83 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.18 నుంచి 40 ఏళ్ళ వయసు కలిగి ఉండి నెలసరి ఆదాయం 15 వేల రూపాయలు లోబడి ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసీ, ఎన్‌పీఎస్ వంటి ప్రభుత్వ పథకాలలో సభ్యులుకాని వారు ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పెన్షన్ పథకంలో చేరేందుకు అర్హులని మంత్రి వివరించారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు నమోదైన 45 లక్షల మంది కార్మికులలో 31 లక్షల మంది కార్మికుల అకౌంట్లను ఆటో డెబిట్ ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ మహమ్మారి కారణంగా భారత్‌తోపాటు ప్రపంచం అంతా ప్రభావితమైనందున ఈ పథకం కింద కార్మికుల నమోదు కూడా మందగించిందని అన్నారు. కార్మికులకు ఊరట కల్పించేందుకు కోవిడ్ కాలంలో ప్రీమియం చెల్లించని వారికి పెనాల్టీని ఎత్తివేసినట్లు చెప్పారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'నదీ కో జానో'



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశంలోని నదులపై యువతకు అవగాహన కలిగించడం, వాటి సంరక్షణలో భాగస్వాములను చేయడంలో భాగంగా భారత ప్రభుత్వ పిలుపు మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురువారం తేది.16.12.2021న విశాఖలోని గోస్తనీ పరివాహక ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమాన్ని''నదీ కో జానో'' నిర్వహించారు.

గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మానవ నాగరికతలన్నీ నదీ పరివాహక ప్రాంతాలలోనే అభివృద్ధి చెందాయని, కాలుష్య రహితంగా నదులను రక్షించుకుని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ సాగుకు, త్రాగు నీటికి మాత్రమే కాకుండా నదులు అపార ఖనిజ వనరులకు, మత్స్య సంపదకు నిలయాలన్నారు. నదులు అంతరిస్తే మానవ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. యువత నదుల సంరక్షణలో భాగస్వాములు కావాలన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.గోపీనాథ్ మాట్లాడుతూ గోస్తనీ నది విశాఖలోని తూర్పు కనుమలలో అనంతగిరి కండలలో ఆవిర్భవించిన గోస్తని దాదాపు 120 కి.మీ. ప్రవహించి సముద్రంలో కలుస్తోందన్నారు. గోస్తనీ పరివాహక ప్రాంతంలో ఖాండలైట్ శిల కారణంగా అద్భుతమైన బొర్రా గుహలు ఆవిర్భవించాయని, గిరిజనుల జీవితం పెనవేసుకుందన్నారు. భీమిలి ప్రాంతంలో సముద్ర వర్తకానికి గోస్తనీ ఎంతో ఉపయోగ పడిందని వివరించారు. ఈ సందర్భంగా గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గోస్తనీ నది సమీపంలోని మత్స్యకారుల నుంచి నదితో వారికి గల అనుబంధం పై వివరాలు సేకరించారు. నదిని పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ కాశీంబీబీ తదితరులు పాల్గొన్నారు.



# నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యతనివ్వండి

**- జీవిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగర సుందరీకరణకు, అభివృద్ధికి పారిశుద్ధ్యమే ప్రధాన భూమికని, ఆ దిశగా శానిటరీ అధికారులు, వార్డు కార్యదర్శులు పారిశుధ్య విధులను నిరంతరం పర్యవేక్షించి నగర అభివృద్ధికి కృషిచేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విశాఖ నగర పర్యటన ఏర్పాట్లలో భాగంగా జోన్ - 2, 3లలో 8, 9, 21, 24వ వార్డులలో పర్యటించారు. బీచ్ రోడ్ నుండి ఉడా పార్కు మీదుగా సిరిపురం జంక్షన్ వరకు నడక పర్యటన చేస్తూ రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని, బీచ్ రోడ్ కు ఇరువైపులా ఉండే పార్కులను/గ్రీన్ స్పేస్ లలో వ్యర్థాలు లేకుండా చూడాలని, బిల్డింగ్ నిర్మాణ వ్యర్థాలు, రాలిపడిన ఎండిన ఆకులు తరలించి శుభ్రపరచాలన్నారు. రోడ్లపై రాత్రి పూట కూడా నిలుపుతున్న చిల్లర వ్యాపార బళ్ళను వెంటనే తరలించాలని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ను ఆదేశించారు. బస్ స్టాప్లలోనున్న నిరాశ్రయులను నైట్ షెల్టర్లకు తరలించాలన్నారు. అనంతరం వి.ఐ.పి. రోడ్ నుండి పోతినమల్లయ్య పాలెం వరకు పర్యటిస్తూ నేషనల్ హైవేలో రోడ్లకిరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, క్రీపర్లు తొలగించాలని, రోడ్లపై చిన్న చిన్న గుంటలను పూడ్చాలని, సెంటర్ మీడియన్లలో వ్యర్థాలు లేకుండా శుభ్ర పరిచే ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్, ప్రధాన వైద్యాధికారికి కమిషనర్ ఆదేశించారు. అనంతరం జోనల్ కమిషనర్ రాము ఫిర్యాదు మేరకు సక్రమంగా విధులు నిర్వహించని శానిటరీ ఇన్స్పెక్టర్ మంగరాజు పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, శివ ప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజినీరు(ఇంచార్జ్) శ్రీనివస్, ఎఎంఒహెచ్ లు డాక్టర్ లక్ష్మి తులసి, డాక్టర్ కిషోర్, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, మంగరాజు, వార్డు శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



*రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో భాగంగా గురువారం ఉదయం ఆయన సతీమణి జ్ఞానేశ్వరి, అవంతి విద్యాసంస్థల వైస్ చైర్మన్ శివ నందీశ్, జీవీఎంసీ చీఫ్ విప్, ఆరోవార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, అవంతి విద్యాసంస్థల మేనేజింగ్ డైరక్టర్ శ్రవణ్ కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. టీటీడీ అధికారులు మంత్రి కుటుంబసభ్యులకు స్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు.*

# ఏపీలో 32 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : భారత వాతావరణ విభాగం ఆంధ్రప్రదేశ్‌లో 32 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, 61 ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లను ఏర్పాటు చేసినట్లు శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో గురువారం విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 974 కిలోమీటర్ల విస్తీర్ణంతో దేశంలోనే అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు తీరప్రాంతంలోనే ఉన్నాయి. ఉష్ణమండల తుపాన్లతో కోస్తా ప్రాంతం ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటూనే ఉంది. పెనుతుపాన్లు, ప్రచండమైన గాలులతో ఏర్పడే జలవిలయం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో తరచుగా పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోందని మంత్రి అన్నారు. పశ్చిమ తీరం కంటే తూర్పు తీరం తుపాను సంబంధించిన విధ్వంసం జరిగే అవకాశాలు ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌కు తుపాన్ల ముప్పు తప్పడం లేదని వివరించారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com